వినాయకుడి లడ్డూ @ రూ.1,49,999


రూ.1,49,999లకు లడ్డూ దక్కించుకున్న రామంతాపూర్‌కు చెందిన ప్రముఖ సంఘ సేవకుడు పాదాల శ్రీకాంత్

రూ.93,000


రూ.93 వేలకు లడ్డూ దక్కించుకున్న ఉప్పల్ గణేష్‌నగర్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి

రూ.3,55,000


ఉప్పల్ శేషసాయినగర్ కాలనీలో రూ.3.55 లక్షలకు లడ్డూ దక్కించుకున్న సుధాశ్యామ్ దంపతులు

రూ.48,800


ఉప్పల్ అపురూప జగపతి హైట్స్ అపార్టుమెంట్‌లో రూ.48,800లకు లడ్డూ దక్కించుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పవన్

రూ.5,60,000


రామంతాపూర్‌లో లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్‌లో రూ.5.60 లక్షలకు లడ్డూ కైవసం చేసుకున్న బీజేపీ నేత వంగాల సంతోష్

రూ.60,000


రామంతాపూర్ పరిధిలోని గ్రేటర్ సత్యానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.60 వేలకు కైవసం చేసుకున్న వెంకట్రావ్ దంపతులు

రూ.1,25,000


రామంతాపూర్ సాయికృష్ణ కాలనీలో వంశరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.1.25 లక్షలకు లడ్డూ కైవసం చేసుకున్న అర్జున్

రూ.3,95,000


చెంగిచర్ల 3వ డివిజన్ ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూను రూ.3.95 లక్షలకు దక్కించుకున్న ప్రకాశ్ చంద్ర దంపతులు

రూ.3,33,333


అల్వాల్‌లోని హెచ్ఎంటీ ఆఫీసర్స్ కాలనీలో లడ్డూను రూ.3,33,333 లక్షలకు దక్కించుకున్న రఘుపతిరావు, ప్రియాంక


అల్వాల్‌లో మేడ్చల్ జోన్ డీసీపీ అంబరీష్, అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ రాజు, పోలీసులు


మల్కాజిగిరి ప్రశాంత్‌నగర్ నుంచి కోళ్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి గణనాథుడు


సఫిల్‌గూడ వద్ద రంగా లింగమయ్య ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ


కాప్రా చెరువు వద్ద జోనల్ కమిషనర్ పంకజ


వాణీనగర్‌లో వినాయకుడి ఊరేగింపులో నృత్యాలు


సఫిల్‌గూడ వద్ద మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు


అల్వాల్ పోలీస్ స్టేషన్ వినాయకుడిని నిమజ్జనానికి తీసుకొస్తున్న పోలీసులు


మౌలాలి పీజీ సూర్యనగర్‌లో పూజల్లో కార్పొరేటర్ సునీత, కాలనీవాసులు


రామంతాపూర్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్లు, ఉత్సవ సమితి నేతలు తదితరులు


ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో వినాయక స్వాగత మండపం వద్ద అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మహేందర్, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తదితరులు


భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి

రూ.71,000


రూ.71 వేలకు లడ్డూ దక్కించుకున్న మేఘన కన్‌స్ట్రక్షన్ నిర్వాహకులు మల్లికార్జున్‌రావు



రూ.51,000


రూ.51 వేలకు లడ్డూను దక్కించుకున్న సంధ్య

మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం


మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: రానున్న ఎన్నికల్లో మల్కాజిగిరిలో తిరిగి మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మల్కాజిగిరిలో పార్టీ జెండాను ఎగురవేద్దాం అన్నారు. పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్‌రెడ్డి, కరంచంద్, శ్రీనివాస్‌రెడ్డి, శివ, మహేష్, రాజు, రాజేష్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నందికంటి శ్రీధర్‌కే కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థిగా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్‌కు అవకాశం కల్పించకపోతే మూకుమ్మడి రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు అధిష్టానానికి హెచ్చరికలు చేశారు. గురువారం అల్వాల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ పటిష్టతకు కృషి చేసిన నందికంటి శ్రీధర్‌ను పక్కన పెడితే పార్టీకి పుట్టగతులు ఉండవన్నారు. కొడంగల్‌లో ఓటమిపాలైన రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్‌కు పోటీ చేస్తే నందికంటి శ్రీధర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా పనిచేసి రేవంత్‌రెడ్డిని గెలిపించుకోవడం జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి ఎంపీగా గెలిచినందుకే ఆయనకు టీపీసీసీ పదవి లభించిందన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకుల కోసం నందికంటి శ్రీధర్‌ను పక్కన పెడుతున్నారన్న వార్తలు వస్తున్న తరుణంలో పార్టీ నాయకులంతా కలిసి సమష్టి నిర్ణయాలు తీసుకోనున్నామన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోభావాలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నందికంటి శ్రీధర్‌కు టికెట్ కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, డోలి రమేష్, అశోక్‌రెడ్డి, సీఎల్ యాదగిరి, సూర్యప్రకాష్‌రెడ్డి, పవన్‌కుమార్, సంజీవ్‌కుమార్, రాజు, ప్రభాకర్, సంతోష్‌రెడ్డి, శివకుమార్, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్, మహిళా అధ్యక్షురాలు వీనస్‌మేరీ, పద్మ, నిర్మల, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: డివిజన్ పరిధిలో రూ.1.33 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. హబ్సిగూడ డివిజన్ కామాక్షిపురంలో రూ.34 లక్షలతో సీసీ రోడ్డు పనులు, మధురానగర్ పార్కు సమీపంలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు, గోఖలేనగర్‌లో రూ.27.50 లక్షలతో సీసీరోడ్డు, వీరరాజారెడ్డి పార్కు లైన్‌లో రూ.27 లక్షలతో సీసీ రోడ్డు, రవీంద్రనగర్ ఎస్ఆర్ అపార్టుమెంట్ పార్కులో రూ.14.5 లక్షలతో నిర్మించిన ఓపెన్ జిమ్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో రాజకీయాలకు తావులేకుండా అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామన్నారు.


హబ్సిగూడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేని చేతన

కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ డీఈ నాగమణి, ఏఈ సాయికిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రాథోడ్, బీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, లేతాకుల రఘుపతిరెడ్డి, కాటేపల్లి రవీందర్‌రెడ్డి, డాక్టర్ బీవీ.చారి, రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, శివ, శ్రీధర్, పరమేష్, ధనలక్ష్మీ, భాగ్యరేఖ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

బోడుప్పల్: బోడుప్పల్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం భగత్‌సింగ్ యువజన మండలి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు. సంఘం ప్రతినిధులు సాయిని నవీన్‌కుమార్, శశిధర్, భానుచందర్, సామల రాకేష్, వినీత్, గణేష్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

మల్లాపూర్: పోరాట యోధుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత, విద్యార్థి లోకం ఉద్యమించాలని మల్లాపూర్ యవదళ్ అధ్యక్షుడు ఎండీ ఉస్మాన్ పిలుపునిచ్చారు. సభ్యులు సత్య, హైపర్, మహేష్, నితిన్, న్యూమన్, నాని, ఫాజీ, నవీన్ ఉన్నారు.


బోడుప్పల్‌లో భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న సంఘం ప్రతినిధులు

చికాగోలో విద్యార్థి మృతి


బాల రేవంత్(ఫైల్)

మల్కాజిగిరి: ఎమ్మెస్ చదవడానికి చికాగో వెళ్లిన మల్కాజిగిరివాసి కానుగుల బాల రేవంత్(23) గురువారం మృతి చెందాడు. మల్కాజిగిరి మారుతినగర్‌కు చెందిన అశోక్ రైల్వే ఉద్యోగి. ఆయనకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడైన రేవంత్ రెండు నెలల క్రితమే ఎమ్మెస్ చదువుకోవడానికి చికాగో వెళ్లాడు. అక్కడ స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. గురువారం స్నేహితులతో కలిసి డిన్నర్‌కి వెళ్లి వచ్చిన తరువాత నిద్రపోయిన రేవంత్‌ను కొన్ని గంటల తర్వాత నిద్రలేపడానికి ప్రయత్నిస్తే అప్పటికే మృతి చెంది ఉన్నాడు. స్నేహితులు రేవంత్ సోదరుడికి రాత్రి ఫోన్ చేసి చెప్పడంతో ఈ విషయం తెలిసింది. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన కుమారుడు మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతదేహాన్ని ఇండియాకు తీసుకు రావడానికి కుటుంబ సభ్యులు ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో శుక్రవారం రూ.4.28 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నట్లు కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. బొల్లిగూడ చౌరస్తా వద్ద రూ.84.50 లక్షలు, టెలిఫోన్ కాలనీ వినాయక మండపం వద్ద రూ.కోటి, బొల్లిగూడ మెయిన్ రోడ్డుకు రూ.93.50 లక్షలు, చింతల చెరువు అంబేడ్కర్ చౌరస్తా వద్ద రూ.20 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్నట్లు వెల్లడించారు. గాయత్రీ హిల్స్ రోడ్డుకు రూ.కోటి, రా చెరువు కట్టపై ఛాట్‌పూజ ఘాట్ నిర్మాణానికి రూ.30 లక్షలతో చేపట్టే పనులకు ప్రారంభోత్సవం చేస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే ఈ పనులకు మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు వెల్లడించారు.

బెల్ట్ షాపుపై దాడి మద్యం స్వాధీనం

మల్లాపూర్: గుట్టుచప్పుడు కాకుండా మద్యం అమ్ముతున్న బెల్ట్ షాప్‌పై మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి నాచారం పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ గోకుల్‌నగర్ ఎఫ్‌సీఐ గోదాం రోడ్డులో వి.రాజు(35) ఓ హోటల్‌లో మద్యం అమ్ముతున్నాడు. మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి సుమారు రూ.10 వేల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకొని నాచారం పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.